


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 17-3-2025 www.prajajyothinews.com పేజీలు : 10

## నెల్లికంటి సత్యానికి ఎమ్మెల్సీతో

# సీపీఐలో నూతనోత్సాహం

విప్లవాల పురిటిగడ్డ మునుగోడుకు సిపిఐ జవసత్వాలు

బడుగు వర్గాల ఉద్యమ వీరునికే సిపిఐ పార్టీ ప్రాధాన్యం

ఎమ్మెల్సీ పదవితో మునుగోడులో పుంజుకోనున్న సిపిఐ పార్టీ





నల్గొండ (సంస్థాన్ నారాయణపురం), మార్చి 16, (ప్రజాజ్యోతి ప్రతినిధి) : విప్లవాల పురిటిగడ్డ మునుగోడు నియోజకవర్గం లో సిపిఐ పార్టీ మళ్లీ తన జవసత్వాలను కూడగట్టి పార్టీ పటిష్టానికి పూనుకున్నట్లుగా తెలుస్తుంది. ఎన్నో పోరాటాలను ముందుండి నడిపించిన నల్లగొండ జిల్లా సిపిఐ కార్యదర్శి నెల్లికంటి సత్యం కు ఎమ్మెల్సీ పదవిని రావడంతో మళ్లీ మునుగోడులో సిపిఐ పార్టీ తన పట్టును బిగించనున్నది. దీనితో మునుగోడు నియోజకవర్గంలో మళ్లీ పార్టీ పూర్వ వైభవం కోసం సిపిఐ పార్టీ ప్రయత్నిస్తుందని చెప్పవచ్చు. గత సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో రాష్ట్రవ్యాప్తంగా కలిసి నడిచిన సిపిఐ పార్టీకి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్సీ పదవిని కేటాయించి కాంగ్రెస్ తన మాటను నిలబెట్టుకుంది.

వివరాలు 9లో...

### సాగులో ఉన్న పంట పొలాలన్నింటికీ పంటకోత వచ్చేవరకు

## సాగునీటిని అందిస్తాం

- ఏ ఎం ఆర్ పి కింద సుమారు 2 లక్షల 20 వేల ఎకరాలకు గాను ఇప్పటివరకు రెండు లక్షల 15 వేల ఎకరాలకు సాగునీటిని అందించాం
- ప్రధాన కాలువ లైనింగ్ చేపట్టేందుకు 850 కోట్లు, మరో 350 కోట్లతో డిస్ట్రిబ్యూటరీల మరమ్మతుకు టెండర్లు పిలవనున్నమని, లైనింగ్ కార్యక్రమం 6 నెలల్లో పూర్తి చేయిస్తాం
- రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

2 లో..



### ఎస్సీ వర్గీకరణ అమలులో

# సామాజిక న్యాయం

- బీసీ కులగణన చేపట్టిన ఘనత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది
- వ్యవసాయ రంగంలో తుంగతుర్తి ని నియోజకవర్గాన్ని అన్నివిధాల ఆదుకుంటా
- ఎస్సారెస్పీ దేవాదుల ద్వారా తుంగతుర్తి నియోజక వర్గానికి సాగునీరు
- రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తం కుమార్ రెడ్డి
- ఎస్సీ వర్గీకరణ, బిసి కులగణన కృతజ్ఞత సభ నిర్వహించడం అభినందనీయం
- వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు
- మాదిగ కులం అయ్యో అంటే బాధపడుతుంది..
- బాధపడే వారిని ఓదారుస్తుంది: ఎమ్మెల్యే మందుల
- తుంగతుర్తిలో ఎస్సీ వర్గీకరణ, బిసి కులగణన కృతజ్ఞత సభ
- ఎస్సీ, బీసీల ఆకాంక్షను ప్రతిబింబించేలా సభ సక్సెస్



తుంగతుర్తి, మార్చి 16,(ప్రజా జ్యోతి) దేశంలోనే ఆదర్శవంతంగా ఎస్సీ వర్గీకరణ బిసి కులగణను చేపట్టి సామాజిక న్యాయం చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులదేనని భారీ నీటిపారుదల శాఖ మాత్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

మిగతా 4లో...

# సాగులో ఉన్న పంట పొలాలన్నింటికీ పంటకోత వచ్చేవరకు సాగునీటిని అందిస్తాం

**ఏ ఎం ఆర్ పి కింద సుమారు 2 లక్షల 20 వేల ఎకరాలకు గాను ఇప్పటివరకు రెండు లక్షల 15 వేల ఎకరాలకు సాగునీటిని అందించాం**

**ప్రధాన కాలువ లైనింగ్ చేపట్టేందుకు 850 కోట్లు, మరో 350 కోట్లతో డిస్ట్రిబ్యూటరీల మరమ్మతుకు టెండర్లు పిలవనున్నమని, లైనింగ్ కార్యక్రమం 6 నెలల్లో పూర్తి చేయిస్తాం**

**ఫామ్ పాండ్ల నిర్మాణం వల్ల భూగర్భ జలాలు పెరిగి రైతుల బోర్లలో నీటి మట్టాలు పెరుగుతాయి**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ మార్చి 16(ప్రజాజ్యోతి ప్రతినిధి):**
సుమారు వెయ్యి కోట్ల రూపాయల నిధులతో ఏఎమ్ఆర్ పి ప్రధాన కాలువలు, డిస్ట్రిబ్యూటరీల లైనింగ్, మరమ్మతు పనులను చేపట్టనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం అయన ఎ ఎం ఆర్ పి ఆయకట్టు పరిధిలోకి వచ్చే కనగల్ మండల కేంద్రం సమీపం లోని మైల సముద్రం చెరువు వద్ద సాగునీటిని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ఈ సంవత్సరం అన్ని గ్రామాలకు సాగునీటిని ఇవ్వడం జరిగిందని ఏ ఎం ఆర్ పి కింద సుమారు 2 లక్షల 20,000 ఎకరాలకు గాను ఇప్పటివరకు రెండు లక్షల 15000 ఎకరాలకు సాగునీటిని ఇచ్చామని, అలాగే ప్రస్తుతం సాగులో ఉన్న పంట పొలాలన్నింటికీ పంటకోత వచ్చేవరకు సాగునీటిని అందిస్తామని, అందువల్ల రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రధాన కాలువ లైనింగ్ చేపట్టేందుకు 850 కోట్లు, మరో 350 కోట్లతో డిస్ట్రిబ్యూటరీల మరమ్మతుకు టెండర్లు పిలవనున్నమని ,లైనింగ్ కార్యక్రమం 6 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ సంవత్సరం డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ లో కంప చెట్లు తొలగించేందుకు తన సొంత నిధులతో 90 లక్షలు వేచ్చించి తొలగించడం జరిగిందని తెలిపారు. రైతులు కాలువలకు గండి కొట్టడం, మోటర్లు పెట్టడం వంటివి చేయవద్దని, ఆయకట్టు చివరి వరకు సాగునీటిని అందించేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని, అప్పుడే చివరి భూములకు సాగునీరు అందుతుందని అన్నారు. ఆయకట్టు చివరిలో ఉన్న భూములకు సాగునీటిని అందించడంతో పాటు, పైన ఉన్న భూములలో రైతులు సాగు చేసుకునేందుకు ప్రభుత్వం తరఫున ఉపాధి హామీ పథకం కింద ఫామ్ పాండ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నామని వెల్లడించారు. ఇందుకు ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, ఫామ్ పాండ్ల నిర్మాణం వల్ల భూగర్భ జలాలు పెరిగి రైతుల బోర్లలో నీటి మట్టాలు పెరుగుతాయని అన్నారు. అలాగే వ్యక్తిగతంగా నీటి నిల్వ



కట్టడాలతో పాటు, ఇడ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకునే ముందుకొచ్చే వారికి ఉపాధి హామీ పథకం కింద మంజూరు చేయడం జరుగుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన రైతులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మైల సముద్రం చెరువు ద్వారా గత సంవత్సరం ఒక ఎకరాకు సాగునీరు ఇవ్వలేదని, ఈ సంవత్సరం 80% సాగునీటితో నింపామని, తాగునీటితో పాటు, సాగునీటికి ఇప్పుడు ఇబ్బంది లేదని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మైల సముద్రం తూమును, నీటి సరఫరాను పరిశీలించారు. అనంతరం డి -25 కాలువను, 6 ఎల్ కాలువను పరిశీలించి అక్కడ రైతులతో ముఖాముఖి మాట్లాడి కాల్వ చివరి భూముల వరకు సాగునీరు అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు .ఎక్కడ పంటలు ఎండిపోవడం లేదని రైతుల ద్వారా నిర్ధారించుకున్నారు. ఈనెల 28 న సుమారు 74 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పునుగోడు, నర్సింగ్ బట్ల, కంచనపల్లి, బక్కసాయికుంట 4 కొత్త లిఫ్టులకు,అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయ అదనపు భవనాల నిర్మాణానికి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇరిగేషన్ ఇంజనీర్లు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, ఇరిగేషన్, వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ, తదితర అధికారులు ఉన్నారు.

# సూర్యాపేటలో నూతన లక్ష్మీ రాజేశ్వరి జ్యువెలర్స్ ప్రారంభం

**నమ్మకానికి మరో చిరునామా**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 16(ప్రజాజ్యోతి):**
సూర్యాపేటలో కస్టమర్ల నమ్మకానికి మరో పేరుగా లక్ష్మీ రాజేశ్వరి జ్యువెలర్స్ నిలుస్తుందని దుకాణ యజమానులు గుడిపాటి నాగరాజు బిక్కు మల్ల రాఘవేందర్ లు తెలిపారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నల్లాల బావి సెంటర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన లక్ష్మీ రాజేశ్వరి జ్యుయెలర్స్ షో రూమ్ లో బంధుమిత్రులతో కలిసి లక్ష్మీ పూజలు చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా లక్ష్మి రాజేశ్వరి జ్యువెలర్స్ లో మజూరి,తరుగు లేకుండా నాణ్యమైన 91.6 బిఐఎస్ హాల్ మార్క్ బంగారు ఆభరణాలు లభిస్తాయని తెలిపారు.మద్యతరగతి ప్రజలకు నాణ్యతగల బంగారు ఆభరణాలను మార్కెట్ ధరకు అమ్మకాలు చేస్తున్నామని తెలిపారు.మా వద్ద వెండి వస్తువులు,వెండి పూజా సామాన్లు నూతన వెరైటీలలో తయారు చేసినవి అమ్మబడునని తెలిపారు.మిత్రులు శ్రేయోభిలాషులు మా నూతన వ్యాపారాన్ని ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బిక్కుమళ్ల అనిత, బిక్కుమళ్ల పుష్పావతి, బిక్కుమళ్ల అతిధి కృష్ణ,తిరునగరు శ్రీనివాసు,ఉమాదేవి, మచ్చా శంకర్,కవిత,గుడిపాటి శేషయ్య,నాగవల్లి,కృష్ణప్రసాద్,కక్కిరేణి చంద్రమోహన్, మాడుగుల నవీన్,బచ్చు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వారి కోసం పోరాడిన మహాపురుషుడు

**బాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు**

**నేడు అమరజీవి పొట్టి శ్రీరాములు 124 వ జయంతి**

**ఆ ధన్యజీవి స్మృతికి నివాళి అర్పిస్తోంది వాసవి క్లబ్ సభ్యులు**




**మునగాల మార్చి 16 (ప్రజా జ్యోతి):**
వాసవి క్లబ్ గ్రేటర్ మునగాల మరియు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఈరోజు స్థానిక మునగాల లో రచ్చబండ దగ్గర మరియు ఎం పి డ్ ఓ కార్యాలయం లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళ్లులు అర్పించడం జరిగింది .ఆమరణ నిరాహారదీక్ష వారి త్యాగం మరువు లేనిది, ఆర్యవైశ్య పెద్దలు అన్నారు ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ వాసవి క్లబ్ వైస్ ప్రెసిడెంట్ వంగవేటి వెంకట గురుమూర్తి , వాసవి క్లబ్ మండల అధ్యక్షులు అర్వపల్లి ప్రవీణ్ కుమార్, జోనల్ చైర్మన్ కాపర్తి మణికంఠ కుమార్ ఆర్యవైశ్య పెద్దలు పి వి డి ప్రసాద్ , గన్నవరపు వెంకన్న, మండల వాసవి క్లబ్ కార్యదర్శి బ్రాహ్మదేవర అఖిల్ , మండల వాసవి క్లబ్ ట్రెజరర్ కందిబండ సతీష్ గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.

**రామన్నపేట మార్చి 16 ప్రజా జ్యోతి**
రామన్నపేట మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన బజ్జూరి నరసింహ కుమారుని వివాహము ఎం ఎస్ గార్డెన్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే పల్లివాడ గ్రామానికి చెందిన మంద చంద్రయ్య కుమార్తె వివాహము శ్రీ లక్ష్మీ గార్డెన్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య ,మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ ,గాదే పారిజాత ,జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, ఎస్కే చాందు ,బిఆర్ఎస్ యువజన విభాగం మండల



అధ్యక్షుడు బత్తుల వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు మామిళ్ల అశోక్, మాజీ ఉపసర్పంచులు బత్తిని మహేష్ ,నాంపల్లి లింగయ్య, నాయకులు మారోజు అనంత చారి, మామిళ్ళ కుమార్ ,ఆవెన గంటి నరసింహ, పులిపలుపుల వీరస్వామి, కళ్లెం స్వామి ,మంద ఉదయ్, కర్రె శీను, నాగరాజు అశోక్, మత్స్యగిరి, ప్రదీప్, శీను, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే

# కఠిన చర్యలు తప్పవు

**కోదాడ టౌన్,మార్చి 16 (ప్రజా జ్యోతి)**
ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాలనుల్లంగించి ఎవరైనా రెండు పూటలు పాఠశాల నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని మండల విద్యాధికారి సలీం షరీఫ్ హెచ్చరించారు. విద్యార్థుల సౌలభ్యం కోసం వారి ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వము, విద్యాశాఖ ఈనెల 15వ తారీకు నుండి ఉదయం ఏడు గంటల 45 నిమిషాల నుండి మధ్యాహ్నం 12:30 వరకు ఒక పూట మాత్రమే తరగతులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినారు. అందుకు అనుగుణంగా అందరూ నడుచుకోవాలన్నారు. పదో తరగతి పరీక్ష కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలు ప్రారంభమైన తర్వాత నుండి మధ్యాహ్నం ఒంటిగంట నుండి 5 గంటల వరకు వారు తరగతుల నిర్వహించవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను ఎవరు అతిక్రమించిన ఉన్నతాధికారుల చర్యలకు బాధ్యులవుతారని తెలిపారు.

## వేసవి లో జిల్లాలో సాగు, తాగునీరూ, విద్యుత్‌కు

# ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో అధికారులతో వ్యవసాయ, నీటిపారుదల, విద్యుత్తు తదితర అంశాలపై సమీక్ష**




**నల్గొండ మార్చి 16(ప్రజాజ్యోతి ప్రతినిధి):**
ఈ వేసవి లో నల్గొండ జిల్లాలో సాగు, తాగునీరూ,విద్యుత్ కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లాలో సాగునీటి సౌకర్యం పెరగడం, ఇతర కారణాలవల్ల విద్యుత్ డిమాండ్ సైతం బాగా పెరిగిందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఈ వేసవిలో సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆదివారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో అధికారులతో వ్యవసాయ, నీటిపారుదల, విద్యుత్తు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ శాఖ సమీక్ష సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లాలో సుమారు లక్ష ఎకరాల ఆయకట్టు పెరిగిందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం ఎక్కువ వరి ధాన్యం ఐకెపి సెంటర్లకు వచ్చే అవకాశం ఉన్నందున ముదునుండే ఏర్పాట్లు చేసుకోవాలని, ధాన్యం కొనుగోలుకు అవసరమైన టార్పాలిన్లు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. కాగా వ్యవసాయ శాఖకు 80 క్లస్టర్లు, ఏ ఈ పోస్టులు కావాలని జిల్లా వ్యవసాయ అధికారి సమావేశం దృష్టికి తీసుకురాగా, మంత్రి తక్షణమే స్పందించి సమావేశ మందిరం నుండే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో ఫోన్ లో మాట్లాడి క్లస్టర్లను మంజూరు చేయాలని కోరగా, అందుకు మంత్రి సమ్మతించారు. నెలలోపు ఈ క్లస్టర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి ప్రకటించారు. జిల్లాలో సనారకం ధాన్యాన్ని ప్రోత్సహించాలని, ప్రస్తుతం సాగులో ఉన్న పంటలతోపాటు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఇటు ఇరిగేషన్ అధికారులు, అటు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే సమయంలో విద్యుత్ కి ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, నల్గొండ పట్టణంతో పాటు, గ్రామాలలో ఎలాంటి కోతలు ఉండవద్దని, ఆయకట్టు చివరి భూముల వరకు సాగునీటిని అందించేందుకు జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషిని మంత్రి అభినందించారు. జిల్లాలో అధికారులు అందరూ రాత్రి, పగలు కష్టపడి పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకొస్తున్నారని, గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం దాన్యం సేకరణ బాగా చేశారని అదే విధంగా రబిలో సైతం చేయాలని చెప్పారు. వచ్చే నెల ఒకటి లేదా రెండు తేదీలలో 36 కోట్ల రూపాయలతో నిర్మించనున్న జిల్లా కలెక్టర్ కార్యాలయ అదనపు భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనతో పాటు, ,15 సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన, మాడుగుల పల్లి పోలీస్ స్టేషన్ భవన శంకుస్థాపన, అలాగే ఇతర ముఖ్యమైన కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నల్గొండ జిల్లా కేంద్రంలో కొత్త పోలీస్ క్వార్టర్ల నిర్మాణం మంజూరు రాబోతున్నదని, అలాగే డిఎస్పీ ఆఫీస్ మంజూరైన కారణంగా వాటికి శంకుస్థాపన చేస్తామని తెలిపారు. 520 కోట్ల రూపాయలతో మంజూరైన బైపాస్ రోడ్డు టెండర్లు పూర్తయ్యాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సమావేశం ప్రారంభమైన వెంటనే జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎమ్మార్పీ ,ఎస్ఎల్బీసీ హై లెవెల్ కెనాల్ ద్వారా అందిస్తున్న సాగునీరు, పంటల పరిస్థితి, తాగునీరు, విద్యుత్తు, తదితర అంశాలపై వివరాలను మంత్రికి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ట్రాన్స్కో ఎస్ ఈ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి శ్రవణ్, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- కరోనా కష్టకాలంలో సైతం ఎంతోమందికి వైద్య సేవలందించి - ప్రభుత్వం కూడా విద్య వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ**

**- నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందించడంతోపాటు - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్గొండ మార్చి 16 (ప్రజా జ్యోతి)**
ఆసుపత్రికి వచ్చిన రోగులకు అడ్వాన్స్ కంటే ముందు మెరుగైన వైద్య సేవలు అందించి వారి మన్ననలు పొందాలని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచించారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్లో నూతనంగా నిర్మించిన సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు..గత పది సంవత్సరాలుగా పట్టణంలో ఈ ఆసుపత్రి ద్వారా ఎంతోమంది పేదలకు మెరుగైన వైద్యమందిచారని, రానున్న రోజులలో కూడా అదే స్ఫూర్తితో ఉండాలని సూచించారు.కరోనా కష్టకాలంలో సైతం ఎంతోమందికి వైద్య సేవలందించి వారికి మనోధైర్యం కల్పించడంతోపాటు వారి ప్రాణాలను కాపాడడంలో కూడా సంజీవని ఆసుపత్రి ముందుందన్నారు.ప్రభుత్వం కూడా విద్య వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసంపాటుపడుతుందన్నారు. సంజీవని ఆసుపత్రి వైద్యులు డాక్టర్ హనుమంతు మాలి,డాక్టర్ ఝాన్సీ రాణి మాట్లాడుతూ.. తమ ఆసుపత్రిలో ఎంతోమంది నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందించడంతోపాటు తక్కువ ధరలతో రోగుల ప్రాణాలను కాపాడడంలో ముందుంటున్నా మన్నారు.గత పది ఏళ్లు గా తమ ఆసుపత్రి మనగడ కోసం అభివృద్ధి కోసం కృషిచేసిన సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం హాజరై మాట్లాడుతూ.. ప్రస్తుతం సమాజంలో వైద్య సేవలకు ఎంతో ప్రాధాన్యత ఉందని వైద్యులు ప్రజల ప్రాణాలను రక్షించడంలో ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి జిఎం విజయరాజు,పి ఆర్ ఓ కోటేష్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,ఐఎంఏ నాయకులు డాక్టర్ తదితరులున్నారు.

## మంత్ర్య తండాలో అంబరాన్నంటిన హోలీ సంబరాలు



**మల్లేపల్లి,మార్చి,16 (ప్రజా జ్యోతి):**
మండల పరిధిలో ఆదివారం హోలీ సంబరాలు అంబరాన్ని అంటుకున్నాయి. మండల పరిధిలో కోలుముంతల్ పహాడ్ మంత్ర్య తండాలో ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ డిజె సప్పులతో, ఆటపాటలతో కేరింతల మధ్య డ్యాన్సులతో సందడి చేశారు. ప్రతి గల్లీలో చిన్న, పెద్ద, ఆడ ,మగ కులమత బేధాలు తేడా లేకుండా తమ జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, కొత్తదనాన్ని ఆస్వాదిస్తూ, ప్రకృతిలోని అన్ని రంగులు ఆకర్షనీయంగా ఉంటాయని, అలాగే మీ జీవితం కూడా రంగుల మయం కావాలని కోరుకుంటూ ఎంతో ఉత్సాహంగా హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ హోలీ సంబరాల్లో మునిగిపోయారు. ముఖ్యంగా హోలీ పండుగ అంటేనే యువతకు ఎనలేని సంతోషం...హోలీ అంటే కేవలం రంగుల పండుగ కాదు.. భారతీయ సంస్కృతిలో ఐక్యతనూ, ఆనందాన్ని పెంచుతుంది. మనదేశంలో హోలీ, సంక్రాంతి, వంటి పండుగలు అన్ని ప్రకృతిలో మనకున్న బంధాన్ని మనుషుల మధ్య ప్రేమానురాగాల ప్రాధాన్యతను తెలుపుతుంది. ఈ కార్యక్రమం సహజ సిద్ధమైన రంగులతో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, అధికారులు యువకులు, మహిళలు, చిన్నారులు, పాల్గొన్నారు.

## కమనియం శ్రీ చెన్నకేషవ కళ్యాణం

**అంగ రంగ వైభవంగా అంబరాన్ని అంటిన మహొత్సవం**

**గోవిందా నామస్మరణతో మార్మోగిన చెన్నకేషవ ఆలయ ప్రాంగణం**

**భూదాన్ పోచంపల్లి, మార్చి 16 (ప్రజాజ్యోతి)**



మున్సిపాలిటీలోని ముక్తపుర్ గ్రామంలో వెలసిన ప్రసిద్ధ శ్రీ చెన్నకేషవ దేవస్థానం నవమి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా వేద పండితుల మంత్రోత్సరాణాల మధ్య అంగ రంగ వైభవంగా సమస్త గ్రామ ప్రజల సమక్షంలో దేవస్థానం కమిటి చైర్మన్ గుండ్ల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి, కొంగరి కృష్ణ, మాజీ సర్పంచ్ దారెడ్డి మల్లారెడ్డి దేవస్థానం ధర్మకర్తలు కల్యాణ కర్తలు మహిళలు యువకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సన్మానించిన మంత్రి కోమటిరెడ్డి

**నల్గొండ మార్చు 16 (ప్రజా జ్యోతి)**



ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన శంకర్ నాయక్ ను రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శాలువా తో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో శంకర్ నాయక్ పాల్గొనగా మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు కూడా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ అబ్బ గోనె రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ నాయక్ నుఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

# ఆయకట్టు చివరి భూములన్నింటికీ సాగునీటిని అందిస్తాం

**ఆయకట్టు చివరి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలం, మామిడాల పెద్ద చెరువును తనిఖీ**



**నల్గొండ మార్చి 16(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ఏ ఎం ఆర్ పి ద్వారా తిప్పర్తి మండలం లోని ఆయకట్టు చివరి భూములన్నింటికీ సాగునీటిని అందిస్తామని రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అందువలన ఆయకట్టు చివరి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఆదివారం ఆయన నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలం, మామిడాల పెద్ద చెరువును తనిఖీ చేశారు. అంతేగాక తిప్పర్తి మండలం మామిడాల చుట్టుపక్కల గ్రామాల్లో ఎంఆర్పి ద్వారా అందిస్తున్న సాగునీటి సరఫరాను తనిఖీ చేశారు. కాగా డి. 40 ప్రధాన కాలువ కింది 11.ఎల్ మైనర్ కాలువ ద్వారా మామిడాల పెద్ద చెరువు నింపే క్రమంలో కాలువ తవ్వకానికి రైతు పురుషోత్తమ రావు అభ్యంతరం తెలుపగా, ఈ విషయమై మంత్రి అధికారులతో నష్టపరిహారం వివరాలన్నింటినీ తెలుసుకున్న అనంతరం మామిడాల పెద్ద చెరువు నుండే నేరుగా పురుషోత్తమ రావు తో మాట్లాడి కెనాల్ తవ్వేందుకు సహకరించాలని, దానివల్ల చెరువు కింద ఉన్న సుమారు 160 నుండి 200 ఎకరాలకు సాగునీరు అందుతుందని కోరగా, అందుకు పురుషోత్తం రావు అంగీకారం తెలిపారు. రైతు అంగీకారం అనంతరం మంత్రి తక్షణమే ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో మాట్లాడుతూ వెంటనే కాలువ తవ్వకం పూర్తిచేసి మామిడాల పెద్ద చెరువును నీటితో నింపాలని, తద్వారా చెరువుకింది ఆయకట్టు భూములన్నింటికీ సాగునీరు ఇవ్వాలని, ఎట్టి పరిస్థితులలో రైతుల పంటలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పూర్తిస్థాయిలో కాలువ తవ్వే వరకు తాత్కాలికంగా తవ్వకం ఏర్పాటు చేసుకొని చెరువుకు నీళ్లు వచ్చేలా చర్యలు చేపట్టాలని ఆర్డీవోను, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మామిడాల తో పాటు, మండలంలోని ఇతర గ్రామాలలో ఆయకట్టు చివరి భూములకు సాగునీరు వస్తుందని అందువలన రైతులేవరు ఆందోళన చెందవద్దని ఆయన కోరారు. చివరి వరకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి రైతులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా మామిడాల పెద్ద చెరువు సమీపంలోనే వడ్డెర కులానికి చెందిన ముత్తం రాజేశ్వరి ఇల్లు లేక గుడిసెలో నివసిస్తుండడాన్ని చూసిన మంత్రి తక్షణమే వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలనిఎం పి డి ఓ ను ఆదేశించారు. అంతేకాక అప్పటివరకు తాత్కాలికంగా నివసించేందుకు 50 వేల రూపాయలు తో ఉండేందుకు షెడ్ లాంటిది ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఆర్ అండ్ డిప్యూటీ ఇంజనీర్ గణేష్,జిల్లా స్థాయి అధికారులు, మండల అధికారులు, ఉన్నారు.

## కేటీఆర్,కెసిఆర్,జగదీశ్ రెడ్డి

# దిష్టిబొమ్మల దగ్ధం



**నల్గొండ మార్చి 16 (ప్రజా జ్యోతి)**

శాసనసభ స్పీకర్ గద్దం ప్రసాద్ పై ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో కేసీఆర్, కేటీఆర్, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి బొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ జగదీష్ రెడ్డి శాసన సభ్యత్వం పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు.శాసనసభ స్పీకర్ పై జగదీష్ రెడ్డి అనుచిత వ్యాకలు చేసినప్పటికీ బిఆర్ఎస్ పార్టీ నేతలు ఖండించకుండా ఆయనకు మద్దతు పలకడం సిగ్గుచేటు అన్నారు. స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, ఆ పార్టీ నేతలు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ గాలి నాగరాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లి సుభాష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు బొజ్జ శంకర్, శ్రీనివాస్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, బోగరి ఆనంద్, కంచర్ల ఆనంద్ రెడ్డి,మామిడి కార్తీక్, పెరిక చిట్టి, చింతపల్లి గోపాల్ ,గుమ్మల నాగిరెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలులో ... (మొదటిపేజీ తరువాయి)



**తుంగతుర్తి, మార్చి 16,(ప్రజా జ్యోతి)**

దేశంలోనే ఆదర్శవంతంగా ఎస్సీ వర్గీకరణ బిసి కులగణను చేపట్టి సామాజిక న్యాయం చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులదేనని భారీ నీటిపారుదల శాఖ మాత్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సా మేల్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బిసి కులగరణ అమలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతాభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. దశాబ్దాల కాలంగా ఎన్నో పోరాటాలు చేసిన ఎస్సీ వర్గీకరణ బిసి కులగణనను దేశంలోనే మొట్టమొదటగా అమలు చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. అలాగే ఇదే శాసనసభ సమావేశాల్లో అమలు చేసిన వాటికి చట్టం చేసి రూపకల్పన ఇవన్నట్లు మంత్రి అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం ఇదే చట్టసభలో అమలు చేయనున్నట్లు మంత్రి అన్నారు. అదేవిధంగా తుంగతుర్తి నియోజకవర్గంలో సాగునీటి సౌకర్యం కోసం ఎస్సారెస్పీ కాలువల ద్వారా అలాగే దేవాదుల ద్వారా సాగునీరు అందించే బాధ్యత తనదేనని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు.వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అలాగే ఎస్సీ వర్గీకరణ బిసి కులగలనా అమల తీరును ప్రజలకు తెలియజేయడానికి రాష్ట్రంలోనే మొట్టమొదటగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో భారీ బహిరంగ సభ పెట్టిన శాసనసభ్యులు మందుల సామేల్ అభినందనీయుడని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేయడంలో కృత నిశ్చయంతో ఉందని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం అన్ని విధాలా అండగా ఉంటామని అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో నియోజకవర్గాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్తామని అన్నారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ మాట్లాడుతూ... తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబాటు తనంలో ఉందని రాష్ట్ర మంత్రులు తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపే దిశగా తమకు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే కోరిక మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి



సాగునీటి రంగానికి నిధులు మంజూరు చేయడం సభలో ఉత్సాహాన్ని నింపింది .అదేవిధంగా చాలాకాలం తర్వాత భారీ బహిరంగ సభలో తుంగతుర్తి ప్రాంతంలో మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడడం కార్యకర్తల్లో మరింత ఉత్సాహం నింపింది . నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో రాహుల్ గాంధీ, సోనియా గాంధీ మల్లికార్జున ఖార్గే, ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలో భాగంగా బీసీ కులగనన ఎస్సీ కులగణన చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ గా వేసి ఈ రెండు హామీలను దేశంలోనే ఒక ఆదర్శమైనటువంటి పద్ధతుల్లో ఒక కొత్త ఒరవడిని తీసుకొచ్చినటువంటి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మనస్పూర్తిగా అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు .ఈ కార్యక్రమాల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని దేశమంత మొత్తం కూడా తెలంగాణ రాష్ట్రం వైపు చూయించి తెలంగాణ రోడ్ మోడల్ చేస్తున్నటువంటి మన ముఖ్యమంత్రి ధన్యవాదాలు అన్నారు. సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రజాయుద్ధ నౌక ఏపూరి సోమన్న, గిద్ద గళం గిద్దె రామ నరసయ్య, ఎర్ర అనుదీప్ కళాబృందం ఆట పాటలతో ఉర్రుతలుగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతం, మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి,రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,నల్లగొండ అధ్యక్షుడు శంకర్ నాయక్, యాదాద్రి అధ్యక్షుడు సంజీవరెడ్డి, జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, గుడిపాటి నరసయ్య,మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ లు, సింగిల్ విండో చైర్మన్ లు, మున్సిపల్ చైర్మన్ లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు, మున్సిపల్ కౌన్సిలర్లు,మండల అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు,యువజన విభాగం నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి

## వెల్లంకి తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి

**రామన్నపేట మార్చి 16 (ప్రజా జ్యోతి)**:శ్రీశ్రీశ్రీ ఈదమ్మ అమ్మవారి ఆశీస్సులతో వెల్లంకి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని గ్రామ తాజా మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల మహేందర్ రెడ్డి అన్నారు. వెల్లంకి గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఈదమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో రైతులు వేసిన పంటకు నీరు లేక ఎండిపోతున్నాయని రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని అమ్మవారి ఆశీస్సులతో నీరు అంది పంట చేతికి వచ్చే విధంగా చూడాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ వరికుప్పల బాబురావు, ఎడ్ల నరేందర్ రెడ్డి, ఎడ్ల కృష్ణారెడ్డి, వరికుప్పల శంకరయ్య, వరికుప్పల సత్తయ్య, వరికుప్పల శ్రీశైలం,





వరికుప్పల గోవర్ధన్, వరికుప్పల మల్లేష్, వరికుప్పల విజయ్, వరికుప్పల శ్రీనివాస్, వరికుప్పల కాశీరాం, వరికుప్పల భాస్కర్, పాశం సతీష్ రెడ్డి, ఈసం ప్రభాకర్ రెడ్డి, పిట్ట మహేందర్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు భక్తులు, ప్రజలు, పాల్గొన్నారు.

# గుర్తు తెలియని బైక్ ఢీకొని ముగ్గురికి తీవ్రగాయాలు

**నిడమానూరు, మార్చి16 (ప్రజాజ్యోతి):** గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఎదురుగా వస్తున్న మరో రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొనడంతో ముగ్గురు వ్యక్తులకు గాయాలు కాగా మరో వ్యక్తికి తీవ్రంగా గాయాలు అయ్యాయి. ఈ సంఘటన నిడమనూరు మండలంలోని ముప్పారం గ్రామ శివారులో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నిడమనూరు మండలంలోని బంకాపురం గ్రామానికి చెందిన కొంగల ఆంజనేయులు(28) తన భార్య కొంగల కరుణ (25)తో కలిసి ఎర్రబెల్లిలో తన బందువుల పెళ్లికి వెళ్తున్నారు. అలాగే పెద్దవూర మండలంలోని



చిన్నగూడెం గ్రామానికి చెందిన మారబోయిన శేఖర్ (30) నిడమనూరు మండలంలోని ముప్పారం గ్రామంలో కనకదుర్గా సహేత ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా బందువుల ఇంటికి ద్విచక్ర వాహనంపై ఒక్కరి వెనుక ఒక్కరి బైక్లు వెళ్తున్నాయి. ఈ క్రమంలో ముప్పారం గ్రామ శివారులోని ప్రమాదకరమైన మూలమలుపు ఉండడంతో ఎదురుగా మరో గుర్తు తెలియని బైక్ వచ్చి రెండు బైక్లను ఒకేసారి ఢీకోట్టింది. దీంతో ముగ్గురు వ్యక్తులకు గాయాలు కాగా మరో వ్యక్తికి తీవ్రంగా గాయాలు అయ్యాయి. బాటసారులు వెంటనే 108 వాహనానికి పోన చేయడంతో 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఎదురుగా వస్తు ఢీకొట్టిన వాహనం పరారిలో ఉన్నట్లు తెలిసింది. ఈ ప్రమాదం జరిగిన ప్రాంతంలో ప్రమాదకరమైన మూలమలును ఉండడం వల్లనే ఈప్రమాదం జరిగినట్లు గ్రామస్థులు , స్థానికులు ఆరోపించారు.

# వరల్డ్ రికార్డు తో మిర్యాలగూడ ప్రతిష్ఠపెంచిన కార్తీకేయ

## కార్తీకేయ ను అభినందించిన మాల మహానాడు నాయకులు



**మిర్యాలగూడ, మార్చి 16,( ప్రజాజ్యోతి ):** చదరంగంలో నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన గుండా కార్తికేయను ఆదివారం మాల మహానాడు నాయకులు అభినందించా రు. అతి చిన్న వయసు లోనే అత్యంత మేధాశక్తితో ప్రపంచ రికార్డును నెలకొ ల్పటం అభినందనీయ మన్నారు. ఈ రికార్డుతో మిర్యాలగూడ కీర్తిని ఇనుమడింప చేశారని అన్నారు. కార్తికేయని స్ఫూర్తిగా తీసుకొని చిన్నారులు క్రీడలలో అత్యున్నత స్థానానికి వెళ్లాలని కోరారు. కార్తికేయ మరిన్ని విజయాలను సాధించి, ప్రపంచ స్థాయి గ్రాండ్ మాస్టర్ గా ఎదగాలని ఆకాంక్షించారు. కార్తికేయ లోని నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించిన తల్లిదండ్రు లు గుండా మహేష్, చంద్రకళ దంపతులను, డైమండ్ చెస్ అకాడమీ కోచ్ మాశెట్టి దివ్యశ్రీని ప్రత్యేకంగా అభినందిం చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, ఉపాధ్యక్షుడు కోడి రెక్క శౌరి, రాష్ట్ర మాల మహానాడు యూత్ అధ్యక్షుడు మాదుగుల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొప్పని నగేష్, విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, డివిజన్ నాయకులు నాగటి గిరి, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పెరుమళ్ళ ధనమ్మ, సామా నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలబడిన జాంబవ మహాసేన నీరునెముల.

**రామన్నపేట మార్చి 16 ప్రజా జ్యోతి.**రామన్నపేట మండలం నీరునెముల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ గతవారం అకాల మరణం పొందింది నోముల లక్షమమ్మ కుటుంబానికి 12000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలబడిన జాంబవ మహాసేన నీరునెముల, ఈ సందర్భంగా జాంబవ మహాసేన నాయకులు మాట్లాడుతూ జాంబవ మహాసేన ఎల్లవేళలా నిరు పేదలకు అండగా ఉండి నిరుపేద



కుటుంబాలకు బాసటగా నిలుస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, నోముల చిరంజీవి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, చిప్పలపల్లి రవీందర్, నోముల నారాయణ, నోముల సుదర్శన్, ముత్యాల శివ, నోముల విష్ణు, నోముల నరసింహ, నోముల మురళి తదితరులు పాల్గొన్నారు.

# బిసి గురుకుల పాఠశాలలో బ్యాక్ లాగ్ సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష

### మార్చి 31 వరకు దరఖాస్తుల స్వీకరణ

### బీసీ గురుకుల ఇన్చార్జి ప్రిన్సిపల్ గోపాలకృష్ణ వెల్లడి

**మునగాల, మార్చి16 (ప్రజా జ్యోతి):-**రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ గురుకుల పాఠశాలలో 2025 -26 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న 6, 7, 8, 9 వ తరగతుల సీట్లను భర్తీ చేయడానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఈ నెల 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ఆకు పాముల ఇన్చార్జి ప్రిన్సిపల్ రాధాకృష్ణ తెలిపారు, ఆదివారం మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ శివారులో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆన్ లైన్లో లేదా మహాత్మ జ్యోతి రావు పూలే గురుకుల విద్యాలయ సంస్థ వెబ్ సైట్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు, దరఖాస్తు చేసుకున్నవిద్యార్థులకు 20-04-2025(ఆదివారం) న ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు, ప్రవేశ పరీక్ష లో వచ్చిన మెరిట్ ఆధారంగా విద్యార్థుల ఎంపిక జరుగుతుందని ప్రవేశ పరీక్షకు అర్హత గల విద్యార్థులు ఆన్ లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు మరిన్ని వివరాల కోసం అధికారిక వెబ్ సైట్ ను సందర్శించాలని వారు తెలిపారు.

# 18న బయ్యారంలో రైతు సంఘం జిల్లా మహాసభ

**మహబూబాబాద్:**

ఈ నెల 18న బయ్యారం లో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం మహబూబాబాద్ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేక వీరన్న, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బి. అజయ్ సారధి రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ముదుపుగల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం 3వ మండల మహాసభ లను నిర్వహించడం జరిగింది ఈ యొక్క మహాసభకు ముఖ్య అతిధులు గా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేక వీరన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బి. అజయ్ సారధి రెడ్డి హాజరై మాట్లాడుతూ..దేశంలో మొట్టమొదటి రైతు సంఘంగా ఏఐకేఎంఎస్ ఆవిర్భవించిందని నాటినుండి నేటి వరకు అనేక రైతంగా సమస్యలపై సమర శీల పోరాటాలు నిర్వహిస్తు రైతన్నలకు అండగా నిలుస్తుందని అన్నారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్ లో కేటాయింపులు తగ్గిస్తూ రైతు వ్యతిరేక విధానాలు అవలంబించే పాలకుల మెడలు వంచాలంటే రైతులు సంఘటిత ఉద్యమాలకు సిద్ధం కావాలని అన్నారు రైతు ఏడ్చినా రాజ్యం ఎద్దు ఏడ్చినా వ్యవసాయం బాగుపడదనే నానుడిలి వాస్తవరూపంలో కనబడుతు...ఏళ్ళు గడుస్తున్నా పాలకులు మారుతున్న రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే విధానాలలో మార్పు రాకపోగా భరింతెగించి కార్పొరేట్ విధానాలతో వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టి రైతంగా ఆత్మ హత్యలకు కనమవుతున్నారని అన్నారు ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త డా "స్వామి నాథన్ సిఫార్స్ లలో ముఖ్యమైనది ఉత్పత్తి వ్యాయానికి 50% కలిపి పంటలకు ధర నిర్ణయించాలనే దానిని బుట్టధాకలు చేసి కనీస మద్దతు ధర కావాలనే రైతన్న కల కలగా మారి ప్రతి సంవత్సరం వేలది మంది రైతన్నలు వ్యవసాయన్ని వీడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరించడం చాలా బాధాకరమని అన్నారు ఈ కార్యక్రమం లో పాండురంగా చారీ తండా సందీప్ పోలగాని శ్రీనివాస్ రేషపల్లి నవీన్ తండా సతీష్ బర్ల వీరన్న గుణగంటి శేఖర్ పీక్య నాయక్ తండా రమేష్ వెంకట్నారాయణ మురళి శ్రీనాథ్ మునెందర్ కొత్తకొండ రాములు బండారి శ్రీను తేజవత్ వినయ్ భానోత్ వెంక్య భానోత్ మంగ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**హనుమకొండ:** హసన్పర్తి మండల పరిధిలోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు క్యాతం రాజు కుమార్ తండ్రి గారైన క్యాతం మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆమె ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు జట్టి యుగేందర్, రుద్రారపు అనిల్, రెమిడి నితిన్, ముల్కలపెల్లి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ శ్రేణులు "కేటీఆర్-జగదీష్ రెడ్డి"
# దిష్టిబొమ్మల దగ్ధం

**దళిత స్పీకర్ ను అవమానించిన జగదీశ్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి**

**పోచంపల్లిలో కాంగ్రెస్ నిరసన**

**భూదాన్ పోచంపల్లి, మార్చి 16(ప్రజాజ్యోతి):**పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో కాంగ్రెస్ మండల పట్టణ కమిటీల ఆధ్వర్యంలో రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు మాజీ మంత్రులు కేటీఆర్ జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేసి బిఆరెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ నిండు శాసనసభలో దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను అవమానించిన బిఆరెస్ సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతు ఎన్నికలకు ముందు దళితున్నే సీఎం చేస్తామని అనేకమార్లు చెప్పిన కేసీఆర్ ఎన్నికలు కాగానే తానే ముఖ్యమంత్రి అయ్యాడన్నారు. సభలో స్పీకర్ ను ఏక వచనంతో ప్రస్తావించడం ఆ స్థానాన్ని అవమానించడమేనని ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ పట్టణ



అధ్యక్షుడు భారత లవకుమార్ డిసిసి ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి సామ మధుసూదన్ రెడ్డి తడక వెంకటేశ్వర్లు మర్రి నర్సింహారెడ్డి నర్సిరెడ్డి కాసుల అంజయ్య తోట శ్రీనివాస్ కుక్క కుమార్ దాసరి నర్సింహ మెరుగు శశికళ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వం సహకరిస్తే... మరింతమంది చాంపియన్ల ను తయారు చేస్తాం

### - డైమండ్ చెస్ అకాడమీ మాశెట్టి దివ్యశ్రీ




**మిర్యాలగూడ, మార్చి 16,( ప్రజాజ్యోతి ):** ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు దాతలు సహకరిస్తే తన డైమండ్ చెస్ అకాడమీ ద్వారా మరింత మంది ఛాంపియన్లను తయారు చేస్తానన్నారు అకాడమీ నిర్వాహకురాలు మాశెట్టి దివ్యశ్రీ. ఆదివారం మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లిలో నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ కోసం అకాడమీ ఆధ్వర్యంలో చెస్ కాంపిటీషన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదరంగం క్రీడ ఎంతో ఖర్చుతో కూడుకున్నదని, ఎన్నో వ్యయప్రయాసల కోర్చి తాము అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదిగామని అన్నారు. గుజరాత్,చెన్నై రాష్ట్రాలలో ప్రభుత్వమే అకాడమీలను ఏర్పాటు చేసి, నిధులు కేటాయించి ప్రత్యేక శ్రద్ధతో క్రీడాకారులను తయారు చేస్తున్నారని అన్నారు. ఇక్కడ కూడా ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు చేయూతనందిస్తే ఈ ప్రాంతం నుండి మరింత మంది ఛాంపియన్లను తయారు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిసి కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ రాష్ట్ర క్రీడల మంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి తమ అకాడమీకి చేయూతనందించేలా కృషి చేయాలని కోరారు. స్పందించిన ఆయన ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నా రు. వారి వెంట అంతర్జాతీయ క్రీడాకారులు అంకిత్ గౌడ్, అరవింద్, ఆశ, తదితరులు ఉన్నారు.

## 19న,మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

**-రాజ్యాంగ సవరణ జరగకుండా వర్గీకరణ సాధ్యం కాదు**

**- మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి**

**మిర్యాలగూడ, మార్చి 16,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో ఈ నెల 19న, నిర్వహిస్తున్న మాలల ఆత్మగౌరవసభనజయవంతం చేయాలన్నారు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ



చూస్తున్నారన్నారుతెలంగాణలో మాలల కంటే మాదిగలే అత్యధిక ప్రయోజనాలు పొందారని, ఈ విషయం ఉషా మెహ్రా కమిషన్ తేల్చి చెప్పిందని అన్నారు. ఇప్పటికైనా దళితులంతా ఐక్యంగా ఉండి ప్రైవేట్ రంగంలో, న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్ల కల్పన, జనాభా అనుగుణంగా 30 శాతం రిజర్వేషన్ల

గవర్న పార్టీల మాటలను నమ్మి ఐక్యంగా ఉన్న దళితుల్లో చిచ్చుపెట్టేందుకు వర్గీకరణ అంటూ మొదలు పెట్టారన్నారు. వర్గీకరణ అనేది జాతీయ సమస్య అని, రాజ్యాంగ సవరణ జరగకుండా వర్గీకరణ సాధ్యపడదని అన్నాడు. ఆర్టికల్ 341, 16(4) లను సవరించాలంటే పార్లమెంటు ఉభయసభలలో ప్రత్యేక తీర్మానం చేయాలని, ఆ బిల్లును దేశంలోని సగం రాష్ట్రాలు ఉభయ సభలలో ఆమోదిస్తే నే, ఆ బిల్లు పార్లమెంట్లో పాస్ అవుతుందని అన్నారు. ఐక్యంగా ఉన్న దళితుల మధ్య విభజన పేరిట చిచ్చుపెట్టి పాలకులు లబ్ధి పొందాలని పెంపు తదితర సమస్యలపై ఐక్యంగా పోరాడేందుకు కలిసి రావాలని కోరారు. ఈసమస్యలపై కూలంకషంగా చర్చించేందుకు ఏర్పాటు చేస్తున్న మాలల ఆత్మగౌరవ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షుడు కోడిరెక్క శౌరి,రాష్ట్రమాలమహానాడుయూత్అధ్యక్షుడు మాదుగుల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధానకార్యదర్శిబొప్పనినగేష్, మాల మహానాడు విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, డివిజన్ నాయకులు నాగటి గిరి, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పెరుమళ్ళ ధనమ్మ,సామా నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా
## శ్రీ లక్ష్మీనారాయణుడి రథోత్సవం



**భూదాన్ పోచంపల్లి, మార్చి 16(ప్రజాజ్యోతి):**పట్టణ కేంద్రంలో కొలువైన శ్రీ లక్ష్మీ నారాయణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రోజున ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా శ్రీ లక్ష్మీనారాయణుడి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి మేలుకొలుపు, నిత్యఆరాధన, వ్రతహోమం, వ్రత బలిహరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పట్టణ కేంద్రంలోని ప్రధాన కూడలిలో మహిళల కోలాటం నృత్యాలు నడుమ భజనలతో స్వామివారి రథాన్ని ఊరేగింపు చేశారు. భక్తులు టెంకాయలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు సామ మధుసూదన్ రెడ్డి పాక మల్లేష్ యాదవ్ భారత లవకుమార్ దేవాలయ చైర్మన్ అంకం వినోద్ ధర్మకర్తలు మోటె మహేష్, కుసుమ వెంకటేశం, చేరాల సుధీర్ కుమార్, గోశిక శివకుమార్, వేశాల మురళి, జినుకల కుమార్, కూరపాటి బాబు, మూషం శ్రీను, సకినాల నాగయ్య, చెరుకు శ్రీకాంత్ గౌడ్, గుణిగంటి సుభాష్ గౌడ్, బోడ సత్యనారాయణ, పెద్దల ముత్యాలు, చేరాల శ్రీకాంత్, సైదుగాని రాములు, కోట మహేందర్ రెడ్డి, బత్తుల బాలాజీ, చేరాల మహేందర్, పొనమోని కావ్య, శెట్టి మణికుమార్, వంగూరి బాలకృష్ణ, జినుకల శ్రీకాంత్, పాపని ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి వ్యాప్తంగా
## సీపీఎం పోరుబాట




**భూదాన్ పోచంపల్లి, మార్చి 16 (ప్రజాజ్యోతి):** పోచంపల్లి వ్యాప్తంగా సీపీఎం పోరుబాట పట్టింది. ఈ సందర్భంగా ఆదివారం రోజున మండలంలోని రామలింగంపల్లి నుండి శివరెడ్డిగూడెం మీదుగా దంతర్ వరకు అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను పూర్తి చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు. పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి శాఖ కార్యదర్శి వారాల మల్లారెడ్డి నాయకులు వెంకటేష్ వీరారెడ్డి లక్ష్మీ నరసింహ రెడ్డి సుధాకర్ రెడ్డి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మూసి కాలుష్యాన్ని నివారించి గోదావరి జలాలు అందించాలి

## -సీపీఎం డిమాండ్

భువనగిరి,రూరల్ మార్చ్ 16(ప్రజాజ్యోతి):మూసీ జల కాలుష్యాన్ని నివారించి ప్రత్యమ్నాయంగా గోదావరి నది జలాల అందించాలని,గ్రామంలో ఇండ్ల మధ్యన ఉన్న కాలువను పైపులు వేసి పూడ్చి ప్రమాదా లను నివారించాలని, ఎక్కడికక్కడ గ్రామంలో పేరకుపోయినా,చెత్తను తొలగించాలని,అన్ని వార్డులలో వీధిలైట్లను ఏర్పాటు,చేయాలని,ఇండ్లు ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు అర్హత కలిగిన వారందరికీ ఇవ్వాలని సిపిఎం పోరు బాటలో భాగంగా భువనగిరి మండలం అనాజీపురం గ్రామంలో సిపిఎం శాఖ ఆధ్వర్యంలో గ్రామ పర్యటన చేసి, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,మండల కార్యదర్శి వర్గసభ్యులు ఏదునూరి మల్లేశం, మాజీ మండల కార్యదర్శి బోల్లెపల్లి కుమార్, మాజీ నీటి సంఘం చైర్మన్ గునుగుంట్ల శ్రీనివాస్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దయ్యాల మల్లేష్, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లా పురం వెంకటేష్, శాఖ కార్యదర్శులు ఏదునూరి వెంకటేశం, కడారి కృష్ణ బొల్లెపల్లి స్వామి,ఎదునూరు జమ్మయ్య,గంగనబోయిన ఎదు,పిట్టల వెంకటేశం బాలనరసింహ,తోటకూర మల్లేశం ఎండి అఫ్జల్, బొల్లెపల్లి క్రాంతి, గంగనబోయిన రాజు నాన్నపురం నాగయ్య భీమయ్య, కృష్ణ,దామోదర్ రెడ్డి,అందె లక్ష్మయ్య, చేగురు స్వామి తదితరులు పాల్గొన్నారు.




# పేద గిరిజన విద్యార్థులలకు పరీక్ష సామాగ్రి పంపిణీ

## -తెలంగాణ బంజార ఎంప్లాయిస్ సేవా సంఘ్ జిల్లా అధ్యక్షులు ధారాసింగ్ రాథోడ్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 16(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికలు,బాలుర హాస్టల్ లలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులలకు పరీక్ష సామాగ్రి (ప్యాడ్లు,పెన్నులు) అందించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని తెలంగాణ బంజార ఎంప్లాయిస్ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు,ఆత్మకూర్ (ఎస్) మండల విద్యాధికారి పాతులోతు ధారాసింగ్ రాథోడ్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని విశ్వభారతి పాఠశాలలో దాత బి శివనాగులు నాయక్ రూ.35వేల ఆర్థికసాయంతో 500 మంది గిరిజన విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిటిడబ్ల్యూఓ శంకర్ తో కలిసి ఆయన మాట్లాడారు.రానున్న రోజుల్లోగిరిజన విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తెలంగాణ బంజార ఎంప్లాయిస్ సేవా సంఘ్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు.జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల,బాలుర సంక్షేమ హాస్టల్ ఉన్న విద్యార్థులందరికి పరీక్ష సామాగ్రిని అందించేందుకు దాతలు ముందుకు రావడం హర్షణీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి గుగులోతు హుస్సేన్ నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు తావుర్యా నాయక్,సూర్యాపేట డివిజన్ అధ్యక్షులు వాంకుడోతు వెంకన్న నాయక్,ధరావత్ రవీందర్ నాయక్, లావుడ్యా చందులాల్ నాయక్, బి రవి నాయక్,బి రాజు నాయక్,జి దీప్ సింగ్, హాస్టల్ వార్డెన్లు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# మోతె తహసిల్దార్ కార్యాలయంలో ఫైల్స్ ట్యాంపరింగ్.

### ఫైల్స్ ట్యాంపరింగ్ కేసులో ఏడుగురికి 14 రోజుల రిమాండ్

### ఈ కేసులో మరో 21 మందిని గుర్తించినట్లుగా సమాచారం




మోతె మార్చి16( ప్రజా జ్యోతి ):మోతె మండలములోని తహసిల్దార్ కార్యాలయంలోని ఫైల్స్ ట్యాంపరింగ్ వ్యవహారం పై సంచలనం రేపిన కేసు ఓ కొలిక్కి వచ్చినట్లే 04-03-2025 నాడు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆర్డీవోతో యుక్తముగా మోతె తహసిల్దార్ ఆఫీసును ఆకస్మిక తనిఖీల లో బయటికి వచ్చిన పహనీలా ట్యాంపరింగ్ ను 11 నకిలీ ఫైల్స్ ను గుర్తించిన కేసు ఇన్ని రోజులు ఉత్కంఠ భరితంగా విచారణ చేసి పూర్తి ఆధారాలతో ఏడుగురు నిందితులను ఆదివారం జడ్జి ముందు ప్రవేశపెట్టారు. వీరికి జిల్లా జడ్జ్ 14 రోజుల రిమాండ్ విధించగా గతంలో సస్పెండ్ అయిన తహసిల్దార్, సంఘమిత్ర ,మహిళా ఆర్ఐ నిర్మలాదేవిని నల్గొండ సబ్ జైలు తరలించారు. మీసేవ నిర్వాహకుడితో సహా మిగతా ఐదుగురిని సూర్యాపేట సబ్ జైలుకు తరలించారు. ఈ కేసులో వీరితోపాటు మరో 21 మందిని గుర్తించినట్లు దర్యాప్తులో తేలినట్లు గా సమాచారం.






# ఎండిన పంట పొలాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే: చిరుమర్తి

### కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకాక రైతులను ముంచారు

### రైతులను వెంటనే ఆదుకోవాలి



చిట్యాల మార్చి 16(ప్రజా జ్యోతి): చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను ఆయన సందర్శించి రైతులని పరామర్శించి మాట్లాడుతూ రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి బాధ్యత లేదని సాగు నీరు అందక పచ్చని పంట పొలాలు కండ్ల ముందే ఎండిపోయి రైతన్న తల్లడిల్లుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు.బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో పాడి పంటలతో సంతోషంగా ఉన్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బీడు భూములుగా మార్చిందని దుయ్యబట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులు తమ పంటలను తామే, కాల్చుకునే పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎండిపోయిన పంట పొలాలకు ఎకరానికి 50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.స్పష్టమైన కారణం లేకుండా మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పై వేటు హేయమైన చర్య అని జగదీశ్ రెడ్డి గొంతు నొక్కి ఏదో సాధిస్తామంటే అది సర్కార్ పిచ్చి ఆలోచన అని అన్నారు కేసీఆర్ పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాంమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొలను వెంకటేష్ గౌడ్,మాజీ ఎంపిటిసి దేవరపల్లి సత్తిరెడ్డి, పేరేపల్లి మాజీ సర్పంచ్ కొలను సతీష్ గౌడ్, బిఆర్ఎస్ ఎలిమినేడు గ్రామ శాఖ అధ్యక్షులు అరూరి శ్రీశైలం,రాచకొండ రాచకొండ కృష్ణయ్య, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పంట రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

### సింగిల్విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి



రామన్నపేట మార్చి 16 (ప్రజా జ్యోతి):రైతులకు అందిస్తున్న పంట రుణాలను యోగంచేసుకోవాలని రామన్నపేట సహకార సంఘ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సహకార సంఘంలో ఆదివారం నాడు ఆయన మాట్లాడుతూరుణమాఫీ అయిన అన్నదాతలకు కొత్త రుణాలు మరియు కొత్తగా కావలసినవారు కూడా ఈనెల 20వ తేదీ వరకు రుణాలు పొందాలని కావున అవసరం ఉన్న రైతులు గడువులోపు సరియైన పత్రాలు జతచేసి రుణాలు పొందాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# సిటీ టాలెంట్ హై స్కూల్లో సైన్స్ ఫెయిర్

## ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన డైనోసార్
## విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 16(ప్రజాజ్యోతి):**విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలని సిటీ టాలెంట్ హైస్కూల్ చైర్మన్ ఆర్.ప్రకాష్ రెడ్డి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని సిటీ టాలెంట్ హైస్కూల్ లో ది సైన్స్ ఒడిస్సీ-2025 ఏ జర్నీ త్రూ సైన్స్ పేరిట సైన్స్ ఫెయిర్ ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ మేథాశక్తిని ప్రదర్శించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని అన్నారు.విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి ప్రోత్సహిస్తే వారు తమ ఆలోచనలకు మరింత పదును పెట్టి మరిన్ని అద్భుతాలను సృష్టించే అవకాశం ఉందన్నారు.విద్యార్థులు విభిన్న ఆలోచనలతో ఎగ్జిబిట్స్ ప్రదర్శించడం అభినందనీయమని అన్నారు.సైన్స్ డైనోసార్,గాలి బాబా,ఆకాశగంగా,పనామా కెనాల్,సోలార్ సిస్టమ్,వాటర్ రాకెట్స్,మాయ చిలుక,సెంటర్ ఆఫ్ గ్రావిటీ వంటి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.అదేవిధంగాచిన్నారులవివిధవేషధారణలు,బతుకమ్మలు,బొమ్మలకొలువుఆకట్టుకున్నాయి.ఈకార్యక్రమంలోపాఠశాలప్రిన్సిపాల్మురళీధర్,ఉపాధ్యాయులు,విద్యార్థులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధరియం ఆయుర్వేద వైద్య సేవలను వినియోగించుకోవాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 16(ప్రజాజ్యోతి):**శ్రీధరియం ఆయుర్వేద వైద్య సేవలను వినియోగించుకోవాలని శ్రీధరియం ఆయుర్వేదిక్ ఐ క్లినిక్స్ అండ్ పంచకర్మ సెంటర్ హైదరాబాద్ బ్రాంచ్ మేనేజర్ పవన్ కుమార్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని శంభో సోలార్ ఎనర్జీ సర్వీసెస్ కేంద్రంలో శ్రీధరియం ఆయుర్వేదిక్ ఐ క్లినిక్స్ అండ్ పంచకర్మ సెంటర్ ఆధ్వర్యంలో ఐ అండ్ జనరల్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ వైద్య విధానంలో ఆయుర్వేదానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.తమకు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలలో కూడా బ్రాంచ్ లు ఉన్నట్లు తెలిపారు.దేశవ్యాప్తంగా 35 బ్రాంచ్ లలో తాము వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు.శ్రీధరియం ఆయుర్వేదిక్ ఐ క్లినిక్స్ అండ్ పంచకర్మ సెంటర్ నందు కంటి సమస్యలతో పాటు ఇతర దీర్ఘకాలిక రోగాలకు వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.ఆయుర్వేద వైద్యం ప్రాముఖ్యతను తెలిపేలా,అవగాహన కల్పించేందుకే ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంత ప్రజలు తమ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.అనంతరం కృష్ణదాస్ మాట్లాడుతూ మన శరీరంలో కళ్ళు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.కంటి చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు.ఆయుర్వేద వైద్య విధానంలో అనేక వ్యాధులను నయం చేయవచ్చని తెలిపారు.శ్రీధరియం ఆయుర్వేదిక్ ఐ క్లినిక్స్ లో కంటి సమస్యలకు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాశెట్టి భాస్కర్,దారం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ను సన్మానించిన
# గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు



**మిర్యాలగూడ, మార్చి 16,( ప్రజాజ్యోతి ):** ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన గిరిజన నేత,డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ ను ఆదివారం తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. హైదరాబాదులోని మునగనూరులో శంకర్ నాయక్ ఇంటికి చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కాంతనాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాణావత్ సైదులు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడ్ తిరుపతి నాయక్, మండల విద్యాధికారులు బాలాజీ నాయక్, చత్రు నాయక్, వెంకన్న నాయక్, లక్ష్మణ్ నాయక్, ధర్మానాయక్, మంగ్యా నాయక్, టీజీయుఏస్ నాయకులు శ్రీను నాయక్, వెంకన్న నాయక్, రవికాంత్, లోక్య , మోతీరాం ల ఆధ్వర్యంలో పుష్పగుచ్చాలతో శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడతానని అన్నారు. గత 30 సంవత్సరాల నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించా నని, తన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం తనకి ఈ అవకాశం కల్పించిందన్నారు. పెద్దల సభలో రాష్ట్ర అభివృద్ధి కోసం తీసుకునే సంచలన నిర్ణయాలలో తనకు భాగస్వామ్యం కల్పించినందుకు, రాష్ట్ర ప్రయోజనాల కోసం కృషి చేస్తానన్నారు.

# మేకల బక్కయ్య మృతికి సంతాపం
# తెలియజేసిన మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం.



**పెన్ పహాడ్ మార్చి 16(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు నారాయణ గూడెం సింగల్ విండో డైరెక్టర్ మేకల బక్కయ్య (59) శనివారం రాత్రి గుండెపోటుతో మృతిచెందాడు.మృతునికి భార్య కళావతి. ఇద్దరు కుమారులు.. శ్రవణ్. అరవింద్ . ఉన్నారు. ఆదివారం జరిగిన అంత్యక్రియల్లో జిల్లా బీఆర్ఎస్ నాయకుడు మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం. నారాయణగూడేం. చీదెళ్ల పి ఏ సి ఎస్ చైర్మన్ లు నాతాల జానకి రామ్ రెడ్డి. వెన్న సీతారాం రెడ్డి. బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్. లు బక్కయ్య మృతదేహం పై పుష్పగుచ్చాలు ఉంచి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.సంతాపం తెలిపిన వారిలో సీనియర్ జర్నలిస్ట్ ధనియాకుల వెంకటేశ్వర్లు. నారాయణ గూడెం పి ఏ సి ఎస్ కార్యదర్శి ఆలకుంట్ల సైదులు.వివిధ పార్టీల నాయకులు.. బాదే ధర్మయ్య. పుట్టల శ్రవణ్ కుమార్. కొండ జానకి రాములు. ధనియాకుల సత్యనారాయణ.ధనియాకుల శ్రీనివాస్. రామినేని పుష్పావతి. లక్ష్మారెడ్డి. మేకపోతుల సైదమ్మ. రామినేని ఆనంద్. మేకల శ్రీనివాస్. మేకల నాగయ్య. మామిడి రామనర్సయ్య. ఎల్లావుల వెంకన్న ఉన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంఖుస్థాపన
# చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**కొండమల్లేపల్లి,మర్చి16,(ప్రజాజ్యోతి):**మండల కేంద్రంలో వివిధ కాలనిలో 90 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్,అనంతరం కొండమల్లేపల్లి మండల పరిధిలోని జానిగాని తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లేపల్లి మండల కేంద్రానికి అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు.రాష్ట్రంలో గత పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు.గ్రామాభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను గ్రామ ప్రజలందరికీ చేరే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, టిపిసిసి సభ్యులు పి ఏ సి ఎస్ చైర్మన్ డాక్టర్ వేణుదర్ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,డి ఈ జీవన్,ఏ ఈ,మాజీ జడ్పీటీసీ సలహాదారుడు యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్,వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్,యువ నాయకులు,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ హైస్కూల్ లో ఫేర్ వెల్ డే సెలబ్రేషన్స్

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి



**సూర్యాపేట టౌన్6(ప్రజాజ్యోతి):**విద్యార్థులు తాము అనుకున్న ఉన్నత లక్ష్యాలను సాధించే వరకు విశ్రమించవద్దని సిద్ధార్థ హైస్కూల్ కరస్పాండెంట్ మర్రు హనుమంతరావు అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ ఫేర్ వెల్ డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుతూ తల్లిదండ్రులకు,గురువులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.తమ పాఠశాలలో నైతిక విలువలతో కూడిన విద్యాబోధన జరుగుతుందన్నారు.విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించేలా ప్రణాళికలను రూపొందించుకొని ముందుకు సాగాలన్నారు.పరీక్షలు అంటే భయాన్ని వీడనాడాలని,రానున్న పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలని అన్నారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శోభ, సుష్మ, ఉమా, వేణు, శశి కుమార్,సిబ్బంది, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లికంటి సత్యానికి ఎమ్మెల్సీతో....(మొదటిపేజీ తరువాయి)



సాధారణ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీతో ఎన్నికల్లో పనిచేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సహకరించిన సిపిఐ పార్టీకి కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్న కూనమనేని సాంబశివరావుకు ఎమ్మెల్యే పదవిని కేటాయించి గెలిపించుకోగలిగారు. దీనితో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిపిఐ పార్టీకి ఒక ఎమ్మెల్యే మరో ఎమ్మెల్సీ పదవి దక్కినట్లు అయింది. రాష్ట్రవ్యాప్తంగా మళ్లీ సిపిఐ పార్టీ తన పట్టును బిగిస్తుండగా, సిపిఎం పార్టీకి మాత్రం రాష్ట్రంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వంటి చట్టసభల పదవులు లేకుండా ఒంటరిగానే మిగిలిపోయిందని చెప్పవచ్చు. ప్రజా ప్రతినిధులను గెలిపించుకోవడంలో సిపిఎం పార్టీ ఎత్తుగడలు విఫలమవుతున్నాయని విమర్శలు వస్తున్నాయి. సిపిఐ పార్టీ మాత్రం వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ పార్టీని పటిష్టం చేసుకుంటున్నట్లుగా తెలుస్తుంది. సిపిఐ పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న బడుగు వర్గాల ప్రతినిధి నెల్లికంటి సత్యం యాదవ్ కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి సిపిఐ పార్టీకి మళ్లీ జవసత్వాలు కల్పించడం ప్రారంభించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక చట్టసభల ప్రతినిధిని ఎంపిక చేసుకోగలిగింది. పార్టీ కోసం పనిచేసిన బడుగు బలహీన వర్గాలకు కూడా ఏదో ఒక రోజు అవకాశాలు వస్తాయనే దానికి నెల్లికంటి సత్యానికి ఎమ్మెల్సీ పదవిని ఇవ్వడం ఉదాహరణగా సిపిఐ పార్టీ కార్యకర్తలు భావిస్తున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత మునుగోడు నియోజకవర్గంలో గత 11 సంవత్సరాల నుంచి సిపిఐ పార్టీకి ఎమ్మెల్యే పదవి లేకపోవడంతో కార్యకర్తలు కొంత నిరుత్సాహానికి గురవుతూ వచ్చారు. ఇప్పుడు ఎమ్మెల్సీ పదవి మునుగోడు నియోజకవర్గానికి చెందిన వ్యక్తికే రావడంతో కార్యకర్తలు నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఎన్నో పోరాటాలు ముందుండి నడిపిన నెల్లికంటి సత్యం**

విప్లవాల పురిటి గడ్డ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గంలో ని ఎల్లలగూడెం గ్రామానికి చెందిన ఉద్యమ వీరుడు నెల్లికంటి సత్యం వ్యవసాయ కుటుంబం నుంచి విప్లవోద్యమం వైపు నడిచాడు. చిన్నతనం నుంచే ప్రశ్నించే తత్వాన్ని పెంచుకున్న నెల్లికంటి సత్యం ఏఐఎస్ఎఫ్, ఏ ఐ వై ఎఫ్ విభాగాలలో పూర్తిస్థాయిలో పనిచేశాడు. విద్యార్థి, యువజన విభాగాలలోని సమస్యలపై నిరంతరం ముందుండి పోరాటం చేశాడు. పార్టీలో చురుకైన కార్యకర్తగా చేరి గ్రామ, మండల కార్యదర్శిగా పనిచేశాడు. నల్లగొండ జిల్లా కార్యవర్గ సభ్యునిగా, సహాయ కార్యదర్శిగా ప్రస్తుతం నల్లగొండ జిల్లా కార్యదర్శిగా పూర్తిస్థాయిలో పార్టీని నడిపిస్తున్నాడు. మునుగోడు నియోజకవర్గంలో సాగు తాగునీటి ఉద్యమాలలో అనేకసార్లు ముందుండి పోరాడారు. నియోజకవర్గంలోని సాగునీటి సమస్యకు కృష్ణ నీరు రావడం ఒకటే మార్గం అని భావించి పోరాటాలు చేశారు. రెండేళ్ల క్రితం మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా సాగు, తాగునీరు , రోడ్లు, రాచకొండ గిరిజన భూ సమస్యల పరిష్కారానికి, చర్లగూడెం భూ బాధితుల కోసం నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్ర చేశాడు. వందలాదిమంది కార్యకర్తలను తనతో పాటు నడిపించాడు. నియోజకవర్గంలో సమస్యలు ఎక్కడ ఉన్నా అక్కడ ముందుండి నిలబడి ప్రభుత్వంతో పోరాడారు. తను నమ్మిన సిద్ధాంతం కోసం నిరంతరం పనిచేస్తున్న నెల్లికంటి సత్యాన్ని ఎమ్మెల్సీ పదవి వరించడం గొప్ప అవకాశం గా మునుగోడు ప్రజలు భావిస్తున్నారు. నెల్లికంటి సత్యానికి ఎమ్మెల్సీ పదవి రావడంతో మునుగోడు నియోజకవర్గం లోని సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు కొత్త ఉత్సాహంలో ఉన్నారు.

**మునుగోడు లో పూర్వ వైభవం కోసం సిపిఐ ప్రయత్నం**

మునుగోడు నియోజకవర్గంలో గతంలో గట్టి పట్టు తో ఉన్న సిపిఐ పార్టీ మళ్లీ తన పట్టును నిలబెట్టుకునే ప్రయత్నాలు ప్రారంభించినట్లుగా తెలుస్తోంది. నియోజకవర్గంలోని సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించిన సిపిఐ పార్టీని ఈ ప్రాంతంలో ప్రజలు అనేక మార్లు గెలిపిస్తూ వచ్చారు. నల్లగొండ ఎంపీగా, మునుగోడు ఎమ్మెల్యేలుగా, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులుగా అనేక మందికి మునుగోడు ప్రజలు సిపిఐ పార్టీ నీ గెలిపించి అవకాశాలు కల్పించారు. మునుగోడు నియోజకవర్గం 1967లో ఏర్పడిన తర్వాత 1985, 1989, 1994 లలో వరుసగా ఉజ్జిని నారాయణరావు సిపిఐ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2004 లో పల్లా వెంకట్రెడ్డి, 2009 లో ఉజ్జిని యాదగిరిరావు లు ఎమ్మెల్యేలుగా గెలుపొంది పనిచేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో సిపిఐ పార్టీ ముందు నుండి పనిచేసినా 2014 నుంచి మునుగోడులో సిపిఐ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొంద లేకపోయారు. మళ్లీ 11 ఏళ్ల తర్వాత 2025 మునుగోడు నియోజకవర్గం కే చెందిన సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యాన్ని ఎమ్మెల్సీ పదవి వరించింది. గతంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా గట్టి పట్టున్న సిపిఐ పార్టీకి ఎమ్మెల్సీ పదవి రావడంతో మళ్లీ పూర్వ వైభవం కోసం ప్రయత్నాలు ప్రారంభించినట్లుగా తెలుస్తుంది. మునుగోడు నియోజకవర్గం లో సిపిఐ పార్టీ మళ్లీ తన పట్టును నిలబెట్టుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయని ప్రజలు భావిస్తున్నారు.

# పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో యువత సాగాలి



**కోదాడ టౌన్, మార్చి 16 ( ప్రజా జ్యోతి):** ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలగరినే ఉమామహేశ్వరి శ్రీధర్ పేర్కొన్నారు ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని ప్రధాన రహదారిపై , పాత ఎంపీపీ కార్యాలయం నందు గల పొట్టి శ్రీరాములు విగ్రహాలకు వైశ్య ప్రముఖులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు పట్టుదల, కార్యదీక్షతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు అన్నారు. నేటి యువత ఆయన పట్టుదలను, లక్ష సాధనను స్ఫూర్తిగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం కోదాడ గాంధీ గుడుగుంట్ల అప్పయ్య వర్ధంతిని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయం ఎదుట గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పైడిమర్రి నారాయణరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పైడిమర్రి సత్య బాబు పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పందిరి సత్యనారాయణ, అవొపా అధ్యక్షులు ఇమ్మడి రమేష్, వంగవేటి శ్రీను, చల్ల ప్రకాష్ రావు, వంగవేటి గురునాదం, ఓరుగంటి పాండు,దోగుపర్తి హైమ , చల్ల లక్ష్మి నరసయ్య, వెంపటి ప్రసాద్, బండారు శ్రీను, జగిని ప్రసాద్ గరిడేపల్లి లక్ష్మణ్ రావు ఇమ్మడి అనంత చక్రవర్తి, వంగవేటి భరత్ చంద్ర, ఆర్యవైశ్య , వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రునికి

# ఆర్థిక సాయం

**ఆర్థిక సాయం అందజేస్తున్న మిత్రులు**



**రూ.70 వేలు అందజేసిన మిత్రులు**

**హాలియా,మార్చి16(ప్రజా జ్యోతి):** స్నేహమంటే సుఖ సంతోషాలతో పాటు కష్టాల్లో కూడా మేమున్నామని భరోసా కల్పించడమే స్నేహానికి నిర్వచనమని నిరూపించారు. హాలియా నలంద ఉన్నత పాఠశాలలో పదవ తరగతి తమతో కలిసి చదువుకొని గత కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మిత్రుడు విషయం తెలుసుకున్న తనతో విద్యనభ్యసించిన తోటి విద్యార్థులు ఆదివారం మిత్రుని నివాసానికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.రూ 70000 వేలు ఆర్థిక సాయం అందజేశారు.తోటి మిత్రునికి ఆర్థిక సాయం అందజేసిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు జలంధర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,పి ఈ టి రాంబాబు పూర్వ విద్యార్థులను అభినందించారు.కార్యక్రమంలోకే. రాజు,పి.వేణుగోపాల్,డి.రాజశేఖర్, శివకుమార్,ఖయ్యాం,పీనరేష్, జలంధర్,మధు,మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల విశ్రాంత ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**నేను ఒక విశ్రాంత ఉద్యోగినే ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఒకటో తేదీనే పెన్షన్, జీతాలు ఇస్తున్నామ్**

**హెల్త్ కార్డులు విశ్రాంత ఉద్యోగుల న్యాయమైన కోరిక 15 నెలల్లో 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసాం**

**11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసాం పారదర్శకంగా పదోన్నతులు బదిలీలు చేసాం**

**గత ప్రభుత్వం 10 ఏళ్ల లో బదిలీలు పదోన్నతులు చేపట్ట లేదు**

**విశ్రాంత ఉద్యోగులకు 24 గంటలు అందుబాటులో ఉంటా విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనాలకు నిధులు మంజూరు చేస్తాం**

**రాష్ట్రస్థాయి క్రీడా సాహిత్య సాంస్కృతిక పోటీలు నిర్వహించడం గర్వకారణం**

**మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి**



**కోదాడ టౌన్ ,మార్చి 16 ( ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల విశ్రాంతి ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రీడా సాహిత్య సాంస్కృతిక ఉత్సవాల ప్రారంభ సమావేశంలో ఎంపీ రఘువీరారెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు విశ్రాంత ఉద్యోగు లంతా తమ కుటుంబ సభ్యులైన అన్నారు తాను ఒక విశ్రాంతి ఉద్యోగినేనని తనకు కూడా సంఘంలో సభ్యత్వం ఇవ్వాలన్నారు గత ఎన్నికల్లో విశ్రాంత ఉద్యోగుల సంఘం కాంగ్రెస్ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించిందని విశ్రాంత ఉద్యోగులకు రుణపడి ఉంటామన్నారు విశ్రాంత ఉద్యోగుల డిమాండ్లన్నీ న్యాయమైనవేనని పరిష్కరించేందుకు తప్పకుండా కృషి చేస్తానన్నారు ఎన్ని ఇబ్బందుల్లో ఉన్న ప్రతినెల మొదటి తేదీనే పెన్షన్ జీతాలు అందిస్తున్నామన్నారు గత ప్రభుత్వంలో పింఛన్దారులు పింఛన్ కోసం ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో 55 వేల పోస్టులు భర్తీ చేశామని 11 టీచర్ పోస్టులు నింపామన్నారు గత పది ఏళ్లలో టీచర్ల ప్రమోషన్లు బదిలీలు జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీనియారిటీ ఆధారంగా ఎటువంటి పైరవీలు లేకుండా పారదర్శకంగా పదోన్నతులు బదిలీలు చేశామన్నారు అన్ని శాఖల్లో పదోన్నతులు బదిలీలు పారదర్శంగా చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేని అన్నారు మూడు దశాబ్దాల పాటు ప్రజలకు సేవలు అందించిన విశ్రాంత ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపుని ఇస్తుందన్నారు గత మూడు దశాబ్దాల నుండి కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజల గుండెల్లో స్థానం కల్పించారని ప్రజలందరికీ రుణపడి ఉంటామన్నారు విశ్రాంత ఉద్యోగుల హెల్త్ కార్డు సమస్య న్యాయమైనదేనని మంత్రివర్గంలో ముఖ్యమంత్రితో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనాలకు నిధులు మంజూరు చేస్తామన్నారు. 60 ఏళ్లు నిండిన మీలో ఉన్న ఉత్సాహం చూసి తాను ఆశ్చర్యపోతున్నానని రాష్ట్రస్థాయిలో క్రీడలు నిర్వహించి అందరికీ విశ్రాంత ఉద్యోగులు ఆదర్శంగా నిలుస్తున్నారని కొని ఆడారు మరో ముఖ్యఅతిథి ఎంపీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో తనకు సంపూర్ణ మద్దతు ఇచ్చి రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించారని విశ్రాంత ఉద్యోగుల సమస్యలను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు అనంతరం తన నిధుల నుండి గరి డే పల్లి విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనానికి 5 లక్షల నిధులు కేటాయించారు అంతకుముందు విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ డా. సుధాకర్ మాట్లాడుతూ భారతదేశంలోనే తొలిసారిగా కోదాడలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు జరుగుతున్నాయని అదేవిధంగా పెన్షనర్ల పితామహుడు నకారే విగ్రహం కూడా కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలోనే ఏర్పాటు చేశారని ఇవిచారిత్రాత్మకంగా నిలిచిపోతాయన్నారు. ప్రభుత్వం తమ సమస్యలకు పరిష్కారానికి రాష్ట్ర సంఘంతో చర్చలు జరిపి పరిష్కరించేందుకు కృషి చేయాలి అన్నారు రాష్ట్రవ్యాప్తంగా 90 లక్షల మంది రిటైర్డ్ ఉద్యోగులు ప్రభుత్వానికి అండగా ఉంటారన్నారు క్యాష్ లెస్ హెల్త్ కార్డుల సమస్య పరిష్కరించాలని, హెల్త్ కార్డుల కోసం వన్ పర్సెంట్ చెల్లించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య మాట్లాడుతూ అందరి సహకారంతో రాష్ట్రస్థాయిలో మూడు రోజులపాటు కోదాడలో క్రీడా సాంస్కృతిక సాహిత్య ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి విశ్రాంత ఉద్యోగులు భారీగా తరలివచ్చారు రావెళ్ల సీతారామయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వంగవీటి రామారావు టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, క్లబ్ అధ్యక్షులు పట్టాభి రెడ్డి వినపల్లి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

**ఆకట్టుకున్న సంస్కృతిక కార్యక్రమాలు...**

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల సందర్భంగా పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ప్రారంభ సమావేశ ఉత్సవాల్లో రిషి డాన్స్ అకాడమీ చిన్నారుల నృత్య ప్రదర్శనలతో పాటు విశ్రాంత ఉద్యోగుల కళాకారుల పాటలు పౌరాణిక ఏకపాత్రాభినయాలతో సభా ప్రాంగణం మారుమోగిపోయింది 33 జిల్లాల నుండి వందలాదిమంది ఉత్సవాలకు తరలివచ్చారు మరో రెండు రోజులపాటు టెన్నికాయిట్ షటిల్ క్యారమ్స్ చెస్ సాంస్కృతిక పోటీలు జరగనున్నట్లు నిర్వాహకులు సీతారామయ్య వెల్లడించారు.

# చిచ్చర పిడుగు...

## చెస్ లో ప్రపంచ రికార్డు సాధించాడు

**9:41నిమిషాల్లో 180 బోర్డ్ ల పై వేగంగా పావులు కదుపుతూ చెక్ మేట్ లు**

**నారా దేవాన్స్ రికార్డ్ బ్రేక్ చేస్తూ సరికొత్త రికార్డ్**

**ఆటతో ప్రపంచ స్థాయి గుర్తింపు పొందాలి**

**- బీసీ కమిషన్ సభ్యుడు సురేందర్**



**మిర్యాలగూడ, మార్చి16,( ప్రజాజ్యోతి ) :** 180 చదరంగం బోర్డులపై ఏకధాటిగా.. అత్యంత వేగంగా పావులు కదుపుతూ...కేవలం 9నిముషాల41సెకను లలో చెక్ మేట్ లు పెట్టి సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పాడు మిర్యాలగూడ పట్టణానికి చెందిన 10 సంవత్సరాల చిన్నారి గుండా కార్తికేయ. గతంలో ఇదే సమస్యను 11:59 నిమిషాలలో పరిష్కరించి ప్రపంచ రికార్డు సాధించిన నారా దేవాన్స్ రికార్డును బ్రేక్ చేస్తూ కార్తికేయ ఈ ఘనతను సాధించి సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో స్థానం సంపాదించాడు. మిర్యాలగూడ పట్టణం లోని మహా టీవీ రిపోర్టర్ గుండా మహేష్,చంద్రకళ దంపతుల కుమారుడైన 10ఏళ్ల కార్తికేయ స్థానిక సంస్కృతి పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నాడు. ఆదివారం మిర్యాలగూడ మండలంలోని యాద్గార్ పల్లి లో డైమండ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంపిటీషన్ లో ఈ ఘనత సాధించాడు. నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులుగా అంతర్జాతీయ చెస్ క్రీడాకారులు ఆశ, అంకిత్ గౌడ్, అరవింద్ ల సమక్షం లో ఏర్పాటుచేసిన ప్రతిభా పరీక్ష లో 9:41 నిమిషాలలో ఘనత సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పాడు. అతని ప్రతిభను గుర్తిస్తూ నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంస్థ ధ్రువీకరణ సర్టిఫికెట్,రివార్డు ను అందజేశారు. చిన్నతనం నుండే చెస్ క్రీడపై కార్తికేయ ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు ప్రోత్సహిస్తూ ఆన్లైన్ కోచింగ్ ఇప్పించారు. అనంతరం ఇటీవల మిర్యాలగూడ లో అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి, కోచ్ మాశెట్టి దివ్యశ్రీ ఏర్పాటు చేసిన డైమండ్ చెస్ అకాడమీలో నాలుగు నెలలుగా శిక్షణ పొందుతూ రాటుతేలాడు. ఆటతో ప్రపంచ స్థాయి గుర్తింపు పొందాలి – బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ :– ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ మాట్లాడుతూ చిన్న వయసులోనే అత్యంత మేధా సంపత్తితో ఆడే చదరంగంలో ప్రపంచ రికార్డు సాధించిన కార్తికేయను ప్రత్యేకంగా అభినందించారు. ఆటలు మరింత నైపుణ్యం పొంది ప్రపంచ స్థాయి గుర్తింపును పొందాలని ఆకాంక్షించారు. చిన్నారిని ప్రతిభావంతుడి గా తీర్చిదిద్దిన తల్లిదండ్రులను, కోచ్ దివ్యశ్రీని ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్ మాట్లాడుతూ చిన్నారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు అకాడమీ నెలకొల్పిన దివ్యశ్రీని, ప్రపంచ రికార్డు సాధించిన కార్తికేయ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మాశెట్టి శ్రీనివాస్, గీత, పల్లి రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే కిశోర్ ను సన్మానించిన తండావాసులు

**ఎమ్మెల్యే కిశోర్ హయాంలో రూ.ఒక కోటి 20 లక్షలతో తమ తండాకు బీటీ రోడ్డు నిర్మాణానికి కృషి చేశారంటూ హర్షం**

**కేసీఆర్ హయాంలోనే రైతులకు, అన్ని వర్గాలకు మేలు జరిగిందంటూ గిరిజన తండావాసుల ఆవేదన**



**తుంగతుర్తి, మార్చి 16, (ప్రజా జ్యోతి)**ఃతుంగతుర్తి మండలం సూర్యతండా గ్రామ ఆవాసం గుట్టకింది తండాకు రూ.ఒక కోటి 20 లక్షల వ్యయంతో మాజీ ఎమ్మెల్యే కిశోర్ సహకారంతో బీటి రోడ్డు నిర్మించినందుకు ఆదివారం ఘనంగా తండావాసులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తమ తండాకు గత ప్రభుత్వంలో రోడ్డు లేకపోవడంతో బీటీ రోడ్డు నిర్మాణం మాజీ ఎమ్మెల్యే కిశోర్ సహకారంతో వేయించడం జరిగిందని వారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రామన్నగూడెం తండా మాజీ సర్పంచ్ గుగులోతు కాంతమ్మ రాములు కుమారుడు నవీన్..అఖిల వివాహ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, ఎస్ఏ రజాక్,రాములు గౌడ్, ఉనికి సాయిలు, గాజుల యాదగిరి, మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్,మాజీ ఎంపిటిసి ఆంగోత్ నరేష్, గోపగాని నరేష్ గౌడ్, గుగులోతు రవి నాయక్,నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సమాజానికి మంచి బాటను విశ్రాంత ఉద్యోగులు చూపాలి

**కోదాడ విశ్రాంత ఉద్యోగుల క్రీడా సాంస్కృతిక పోటీలు ఆదర్శనీయం**

**కుటుంబ సభ్యుల ఎడబాటుకు విశ్రాంత ఉద్యోగుల కార్యక్రమాలు ఆటవిడుపు**

**విద్యా ,వైద్యం, మౌలిక సదుపాయాలు సమాజానికి ఎంతో అవసరం**

**అర్హులకే ఉచిత పథకాలు అందించాలనేదే నా అభిప్రాయం**

**విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేస్తా..... రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**కోదాడ టౌన్ ,మార్చి 16 (ప్రజా జ్యోతి):** కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్రస్థాయిలో క్రీడా సాహిత్య సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం ప్రశంసనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు ఆదివారం కోదాడ పట్టణంలో పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ సీతారామయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడా సాహిత్య సంస్కృతిక ఉత్సవాల ప్రారంభ సభ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ప్రస్తుత పరిస్థితుల్లో యువత కానీ పెద్దవాళ్ళు కానీ క్రీడలకు సమయం కేటాయించే పరిస్థితుల్లో లేరన్నారు. గతం లో ఎమ్మెల్యేలకు కూడా క్రీడా పోటీలు ఉండేవని ప్రస్తుతం సమయం లేక క్రీడలు ఆడ లేకపోతున్నామని చెప్పారు.ఇటువంటి పరిస్థితుల్లో కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్రస్థాయిలో క్రీడా సాహిత్య సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం ఆదర్శనీయమన్నారు. ఉద్యోగులుగా సమాజానికి మూడు నాలుగు దశాబ్దాలు సేవలందించి ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యుల ఎడబాటు నుండి ఉపశమనం పొందేందుకు ఈ ఉత్సవాలు ఎంతో దోహద పడతాయన్నారు. ఆప్యాయత ప్రేమాభిమానాలు ఉన్న ఉద్యోగ చదువుల రీత్యా పిల్లలు తమతో ఉండే పరిస్థితి లేదన్నారు. గతంలో నీటిపారుదల శాఖ మంత్రిగా రోడ్డు రవాణా శాఖ మంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశానన్నారు.కోదాడ జడ్చర్ల, కోదాడ, ఖమ్మం,కొరివి రహదారుల ఏర్పాటుకు కృషి చేశానన్నారు.సమాజానికి విద్య వైద్యం తో పాటు, మౌళిక సదుపాయాలు ఎంతో ఆవశ్యకం అన్నారు. ఉచిత పథకాలు అర్హులకే ఇవ్వలనేది తన అభిప్రాయం అన్నారు. బడ్జెట్ సమావేశాల అనంతరం విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర నాయకులతో సమావేశం ఏర్పరిచి అవసరమైతే ముఖ్యమంత్రితోమాట్లాడి ˊమస్యలన్నిటినీపరిష్కరిస్తానన్నారు. సమాజం లో విశ్రాంత ఊద్యోగుల పాత్ర ఎంతో కీలకం అన్నారు. విశ్రాంత ఉద్యుగుల పై అభిమానం తో ఎన్ని పనులు ఉన్న వదులుకొని సమావేశానికి వచ్చానన్నారు.ఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల శక్తి ని తక్కువ అంచనా వేస్తే ఎక్కడ ఉంటారో తెలుస నీ విశ్రాంత ఉద్యోగుల సలహాలు సూచ తప్పకుండా పరిగణ లోకి తీసుకుంటామన్నారు. కాగ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ఆల్ ఇండియా పెన్షర్స్ సమాఖ్య జనరల్ సెక్రటరీ డాక్టర్ సుధాకర్ విశ్రాంత ఉదోగుల హెల్త్ కార్డులు, పీఆర్సీ, డీఏ లు , ఇతర సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెనేపల్లి చందర్ రావు, డీసీసీ బి మాజీ చైర్మెన్ ముత్యారపు పాండురంగారావు, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చంద్ర శేఖర్ ,జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎర్నేని రామారావు, వేనే పల్లి శ్రీని వాస్, క్లబ్ అధ్యక్షుడు పట్టాభి రెడ్డి అన్ని జిల్లా ల అధ్య క్ష కార్య ధర్శులు, మండల బాద్యులు ఉన్నారు.

# డంపింగ్ యార్డ్ ను తరలించాలి



**చిట్యాల మార్చి 16(ప్రజా జ్యోతి)**ఃచిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఒకటవ వార్డు శివనేనిగూడెం చిట్యాల మధ్యన డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడంతో శివనేనిగూడెం ప్రజలు తీవ్ర ఇబ్బంది గురికావడం జరుగుతుంది.గత మూడు రోజులుగా డంపింగ్ యార్డ్ లోని చెత్త తగలబడి పెద్ద ఎత్తున మంటలు రావడంతో శివనేనిగూడెం గ్రామ ప్రజలు అక్కడికి వెళ్లి చూడగా దుర్వాసనతో పొగలు మొత్తం కమేసాయి డంపింగ్ యార్డ్ ను వెంటనే ఇక్కడి నుంచి తరలించాలని గ్రామ ప్రజలు డంపింగ్ యార్డ్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ నుంచి వచ్చే దుర్వాసన వల్ల చిన్నపిల్లలు పెద్ద వయసు వాళ్ళు జీవరాసులు అస్వస్థకు గురై ఆసుపత్రిలో చేరడం జరిగింది దుర్వాసనతో కూడిన పోగలు రావడంతో తీవ్ర ఇబ్బంది గురికావలసి వస్తుంది గ్రామ ప్రజలు ఇది ఇలానే కొనసాగితే గ్రామంలో చాలామంది ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు చిట్యాల పట్టణంలోని రకరకాల వ్యర్థాలను ట్రాక్టర్ తో తీసుకొచ్చి డంపింగ్ యార్డ్ లో పోయడంతో అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన చలనం లేకుండా పోయింది చెత్త మొత్తం గుట్టలు గుట్టలుగా పేరుకుపోవడంతో ఊరికి పెను ప్రమాదంగా మారిందని దీనిపైన ప్రజలు పార్టీలకతీతంగా కలిసి డంపింగ్ యార్డ్ తొలగించేంతవరకు పోరాటం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రుద్రవరం లింగస్వామి,గుండాల నరేష్,దామరోజు నాగరాజు, కన్నబోయిన మురళి,కాంగ్రెస్ నాయకులు నూతి సైదులు, రుద్రవరం సహదేవులు,సిపిఎం నాయకులు పలమాకుల అర్జున్, టిఆర్ఎస్ నాయకులు రుద్రవరం వంశీ,కృష్ణవేణి డైరెక్టర్ కన్నేబోయిన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# గుడి నిర్మాణం పనులకు విరాళం



**నాంపల్లి,మార్చి,16(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయం నిర్మాణం పనులు వేగవంతంగా కొనసాగుతున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ కోట రఘునందన్ పేర్కొన్నారు. దేవాలయం నిర్మాణం పనులకు మండల కేంద్రానికి చెందిన గుర్రం చంద్రమౌళి- ధర్మపత్ని యాదమ్మ ల కుమారుడు గుర్రం శ్రీను దేవాలయ నిర్మాణానికి సహాయార్థంలో భాగంగా రూ. 51,234 విరాళంగా దేవాలయ కమిటీ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ నిర్మాణం పనులు శ్రీ రామ నవమి వరకు పూర్తి చేసి, పండుగ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు.